


# మనం

తూర్పు, పశ్చిమ,
కృష్ణాజిల్లాలు

ఆదివారం
03-11-2024

4
పేజీలు




# మాతా శిశు మరణాలను తగ్గించాలి



– కలెక్టర్ నిధి మీనా

విజయవాడ నవంబర్ 2 మనం న్యూస్ మాతా శిశు మరణాలకు సరైన కారణాలు లేకపోయినా మరణాలలో ఇటువంటి లోపాలను గుర్తిస్తే సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ప్రభుత్వ వైద్యులు జవాబుదారీతనంతో సేవలందించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. ఈ ఏడాది జులై ,ఆగస్ట్ ,సెప్టెంబర్ మాసాలలో జిల్లాలో జరిగిన రెండు మాతా, నాలుగు శిశు మరణాలకు గల కారణాలపై శనివారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలపై పూర్తిస్థాయి సమీక్షా నిర్వహించి మరణాలకు గల కారణాలపై వైద్యులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా గర్భం దాల్చిన సమయం నుండి బిడ్డకు జన్మనిచ్చి ఎదిగేవరకు కంటికి రెప్పలా కాపాడి వారి పూర్తి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినప్పుడే మరణాలను నివారించగలుగుతామన్నారు. జులై ,ఆగస్ట్ ,సెప్టెంబర్ మాసాలకు సంబంధించి నాలుగు శిశు మరణాలు, రెండు మాతృ మరణాలు సంభవించాయన్నారు. ఇందుకు గల కారణాలను సమీక్షిస్తున్నపుడు వైద్యులు సిబ్బంది ఎవరికివారు తమ తప్పేమిలేదని అంతా బాగానే చూసామని చెబుతున్నారని అటువంటప్పుడు మరణాలు ఎందుకు సంభవిస్తాయని అన్నారు. మాతా శిశు మరణాలకు కారణం ఎవరికివారు మాదికాదని మేము అంత బాగానే చూశామని చెప్పడం న్యాయం కాదన్నారు. ఇక నుండి ప్రతి కేసును సంక్షిప్తంగా సమీక్షించి నివారణ చర్యలను చేపట్టకపోతే సమావేశాలను నిర్వహించడంలో అర్థం లేదన్నారు. వైద్యం చేయడంలో వచ్చే పేరు ప్రఖ్యాతలు ఒక మరణంతో దిగజారిపోతాయని గుర్తించుకోవాలన్నారు. మరణించిన వారిలో నిరుపేదలైన కుటుంబాలకు చెందిన తల్లులు, శిశువులు ఉండడం బాధాకరమన్నారు. గర్భిణీ దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించి లోపాలను నివారించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగరాదన్నారు. మాతా శిశు మరణాలు పునరావృతం కాకూడదని, వైద్యుల నిర్లక్ష్యంతో మరణాలు సంభవించినట్లు గుర్తిస్తే సంబంధిత వైద్యాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, జిజిహెచ్ వైద్యులు డా. ఆర్. సౌజన్య, డా. సవిత, డా. మదీన అహ్మద్, సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యురాలు డా. ఎస్ సుమతి, డిస్ట్రిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా. అమృత, డిప్యూటి డియం అండ్ హెచ్ ఓ డా. హిందుమతి, టిబి యం హెచ్ ఓ డా. పద్మావతి, ఐసిడిఎస్ సిడిపివో జి మంగమ్మ, ఎం. నాగమణి, సూపర్వైజర్లు, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.



# దీపం 2.ఓ పథకం పేద మహిళలకు వరం..

హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్





విజయవాడ నవంబర్ 02 మనం ప్రతినిధి పేదల సమస్యలు అర్థం చేసుకున్న మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని దీపం - 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్థానిక చెన్నా రెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టి వేశారని అన్నారు. గౌ. ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గతంలోనే 2014-19 సం.లో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా దీపం 2. ఓ పథకాన్ని నిన్న ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారని అన్నారు. మన రాష్ట్రంలో కోటి యాభై లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్క

## శ్రీ క్షీరా రామలింగేశ్వరుని దర్శించుకున్న ఏపీ లోకాయుక్త జడ్జి రజని దంపతులు



పాలకొల్లు, నవంబర్ 2, మనం ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జడ్జి పి రజిని దంపతులు శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులను దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, ఎండోమెంట్ ఆఫీసర్ ఈవీ సుబ్బారావు, తాసిల్దార్ వై దుర్గా కిషోర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటానిఅందజేశారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయా

– మంత్రి రామానాయుడు

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ



పాలకొల్లు,నవంబర్2, మనం ప్రతినిధి:శనివారం పాలకొల్లు మంత్రివర్యులు కార్యాలయంలో మంత్రి రామానాయుడుని జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కార్పొరేటు పాఠశాలల ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ప్రతి ఉన్నత పాఠశాలలలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి పదవ తరగతి ఉత్తీర్ణతలో పశ్చిమగోదావరి జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పాఠశాలలు పనితీరును పరిశీలించాలని ఎక్కడయినా లోటుపాట్లు ఉన్న యెడల సరిదిద్దాలన్నారు. జటిలమైన సమస్యలు తలెత్తిన యెడల వెనువెంటనే నా దృష్టికి తీసుకురావాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,మండల విద్యాశాఖా అధికారులు గుమ్మళ్ళ వీరస్వామి, ఆర్.యన్.యస్.వి.జి శర్మ, జిల్లా, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాధనంతో ప్యాలెస్‌లు కట్టడం ఏంటి? చాలామంది ఎగిరిపోతారు.. సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

రుషికొండ భవనాల నిర్మాణం ముమ్మాటికీ నేరమే అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.. భవన నిర్మాణాల తీరు.. నిబంధనల ఉల్లంఘనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదు. పూర్తి విచారణ జరిపి శిక్షిస్తామని హెచ్చరించారు.. రుషికొండపై నిర్మించిన భవనాలను సీఎం చంద్రబాబు శనివారం పరిశీలించారు.. ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో హెచ్చరికలు కూడా పంపారు. ఒక వ్యక్తి విలాసం కోసం వందల కోట్లు పెట్టి రుషికొండ భవనాలు నిర్మించారు. ఏ ఒక్క నిబంధన కూడా పాటించలేదు. ఇది ముమ్మాటికీ నేరమే. ఈ నేరంలో భాగమైన వారికి శిక్షపడాల్సిందే. విచారణ చేపట్టి అందరినీ బయటకు లాగుతామంటున్నారు సీఎం చంద్రబాబు. ప్రకృతిని విధ్వంసం చేసి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రుషికొండ భవనాలను నిర్మించారని పేర్కొన్నారు. కోర్టును కూడా తప్పుదోవ పట్టించారన్నారు. ఇప్పుడు అసలు వాస్తవాలు కోర్టు ముందు

## నవంబర్ 13 నుంచి జాతీయస్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు

**చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడి**




పాలకొల్లు, నవంబర్ రెండు, మనం ప్రతినిధి: స్థానిక కాస్మోక్ కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ క్రీడల పోటీలు నవంబర్ 13 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలు 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్, 70 ప్లస్, 75 ప్లస్ వయసువారికి పాలకొల్లు, నరసాపురం కోర్టులలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ పోటీలు ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు చెరుకూరి బుద్ధవతారం రాజు స్మారకర్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ క్రీడలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రైజ్ మనీ మూడు లక్షలు రూపాయలు అని తెలిపారు. 5వ తేదీన ప్రవేశ దరఖాస్తులు తీసుకుంటారని, 11 క్వాలిఫై మ్యాచ్ లు ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవ క్రీడల పోటీలు సభకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ దాసిరాజు లను ఆహ్వానించామని తెలిపారు. 17వ తేదీ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ ముగింపు సభ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని గాంధీభవన్రాజు వివరించారు. ఈ కార్యక్రమాలును విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివి సోమరాజు, ఆర్ సత్యనారాయణ రాజు, గొట్టుముక్కల శ్రీనివాసరాజు భూన్ రాజు పాల్గొన్నారు.

## పంచారామాల సందర్శనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు


మైలవరం నవంబర్ 02 మనం న్యూస్ :విజయవాడ నుంచి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలైన పంచారామాల దర్శనం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి(అమరేశ్వరుడు), పాలకొల్లు(క్షీరరామలింగేశ్వరుడు), భీమవరం(సోమేశ్వరుడు), ద్రాక్షారామం(భీమేశ్వరుడు), సామర్లకోట(కుమార రామ భీమేశ్వరుడు) క్షేత్రాలను దర్శించుకునేలా సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులు నడుపుతున్నామని తెలిపారు. నవంబరు 2,3,4, 9,10,11,15,16,17,18, 23, 24,25 తేదీల్లో నే కాకుండా గ్రూపుగా వెళ్లే వారికోసం 35 మంది సభ్యులు లేదా 39 మంది భక్తుల కోసం ప్రత్యేక బస్సులను కోరుకున్న తేదీలలో ఏర్పాటు చేయనున్నామన్నారు. పంచారామాల క్షేత్రాల సందర్శన అనంతరం తిరిగి విజయవాడ చేరుకుంటాయి. సూపర్ లగ్జరీకి ఒక్కొక్కరికి రూ.1,120, అల్ట్రా డీలక్స్‌కు రూ.1,070 టిక్కెట్ చార్జీలుగా నిర్ణయించామన్నారు . టిక్కెట్లను ఆన్‌లైన్‌లో లేదా డిపో కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చు అని అన్నారు. వివరాల కోసం సంప్రదించాల్సిన నెంబర్ 8074298487.

## చిత్ర కళా పోటిలలో అంజి ప్రతిభ



కాట్రేనికోన నవంబర్ 2 మనం న్యూస్ సృష్టి ఆర్ట్ అకాడమీ మరియు కళాయజ్ఞ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చిత్రకళా పోటీలలో కాట్రేనికోనకి చెందిన చిత్రకారులు అంజి ఆకొండి కి స్థానం లభించింది.ప్రాచీన భారతం పేరుతో ఈ చిత్రకళా ప్రదర్శన మరియు పోటీలలో మన భారతదేశానికి చెందిన ప్రముఖ పురాతన వైద్య శాస్త్రానికి సంభందించిన సుశ్రుతుడు, చరకుడు మొదలైన వైద్యులు... నిర్వహించిన ఆనాటి వైద్య విధానాలని ఈనాటి ప్రజలకి అవగాహన కల్పిస్తూ... మన భారత దేశపు ప్రాచీన వైద్య విధానం యొక్క ప్రాముఖ్యతను..గొప్పతనాన్ని తెలియజేస్తూ చిత్రకారుడు అంజి ఆకొండి అక్రిలిక్ కలర్స్ తో గీసిన అద్భుతమైన చిత్రం ఈ పోటీలలో పాల్గొనే అర్హత దక్కించుకుంది.ఈ నెల 3 వతారీఖున జరిగే ఈ పోటీలలలో విజేతలను సాయంత్రం 4 గంటలకి ప్రకటించానున్నారని చిత్రకారుడు అంజి తెలిపారు.ఈ కార్యక్రమాలని ప్రముఖ చిత్రకారులు శేష బ్రాహ్మం మరియు రవీంద్ర నిర్వహించనున్నారు

## సీనియర్ పాత్రికేయులు సొంగా లాజరస్ మృతి




తాళ్లపూడి, 2 నవంబర్ (మనం న్యూస్)సీనియర్ పాత్రికేయులు సొంగా లాజర్ (65) శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన కు రోడ్ ఆక్సిడెంట్ అయిన తరువాత నుండి కాలు తీసివేయటం తో ఇంటికే పరిమిత మయ్యారు. సంధ్య జ్యోతి, ఆంధ్ర ప్రభ, ఆంధ్ర జ్యోతి తదితర పత్రికల్లో దాదాపు గా రెండు దశాబ్దాల పాటు పని చేసారు. ఎల్.ఐ.సి ఏజెంట్ గా పనిచేశారు. ఆయన మృతికి తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నకుటి ప్రమోద్, పాత్రికేయులు శ్రీనివాస్, గోపాలకృష్ణ తదితరులు లాజర్స్ కు నివాలులు అర్పించారు.

## మహిళలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే తాటతీస్తాం:పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి,నవంబర్ 2 (మనం న్యూస్):మహిళలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసే వారు ఎంతటి వారైనా తాటతీస్తామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వై.సి.పి పే.టీ.ఎం బ్యాచ్ ఇటీవల సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. మహిళల పట్ల వివక్ష చూపుతూ అసభ్యకరమైన పోస్టులు పెట్టే వ్యక్తులు ఎంతటి వారైనా క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళల హక్కులు కాపాడేందుకు మంచి చట్టాలను తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.ఇటీవల కొందరు పే.టి.యం బ్యాచ్ లు చేస్తున్న ఆగడాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ్యులతో, పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారని ఆ సమావేశంలో మహిళల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ఆకతాయితనంగా పోస్టులు పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఇకపై పేటీఎం బ్యాచ్ ఆగడాలను సహించబోమని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి,బిజెపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సుంకవల్లి సాయికృష్ణ, కొండపల్లి ప్రసాద్,ఎం.పి.టి.సి నాలి శ్రీనివాస్, జీలుగుమిల్లి ఎస్.ఐ పి.నవీన్,జనసేన టౌన్ అధ్యక్షులు కోలా మధు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు తుది గడువు నవంబర్ 6



తాళ్లపూడి, 2 నవంబర్ (మనం న్యూస్) గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటర్ల నమోదు ఈ నెల 6 తేదీ తో ముగు స్తోందని తాళ్లపూడి తహశీల్ధార్ రవీంద్ర నాద్ తెలిపారు. ఇంకను ధరఖాస్థులు చేసుకునే వారు త్వరపడాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆఫ్ లైన్ లో 230 మంది, ఆన్లైన్ లో 254 మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే 50 శాతం మంది మాత్రమే నమోదు చేసుకున్నారని తెలిపారు. 2019 లో 1416 దరఖాస్తులు వచ్చాయని, అప్పట్లోనే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మేరుకు వాటిని పరిశీలించినట్లు తెలిపారు. కళాశాలలోను, ఉద్యోగస్తులకు అవగాహన కలిగేలా సమావేశాలు కూడా నిర్వహించామని తహశీల్ధార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్గా నెక్కంటిసత్యనారాయణ ( సతీష్) నియామకం.



ఆచంట నవంబర్ 2 మనం న్యూస్ : ఆచంట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నెక్కంటి వెంకట సత్యనారాయణ, (సతీష్).నియమితులయ్యారు. ఈయన గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నెక్కంటి వెంకట సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్ రాజు, సీనియర్ నాయకులు కనుమూరి బాపిరాజు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మిషన్ మోడ్ కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ మహేష్ కుమార్




అమలాపురం నవంబర్ 2: మనం ప్రతినిధి కోనసీమ జిల్లాప్రగతి పథంలో పయనించేందుకు, వివిధ ప్రాంతాల మధ్య సుస్థిరాభివృద్ధి సాధనకు రోడ్లు ప్రధాన కీలక భూమిక పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గుంతలు రహిత రోడ్లు మిషన్ మోడ్ కార్యక్రమంలో భాగంగా గన్నవరం నుండి కె.ఏనుగుపల్లి వరకు సుమారు 4.6 కిలోమీటర్ల మేర గుంతలు రహిత రోడ్లుగా తీర్చిదిద్దేందుకు రూ. 1.70 కోట్ల అంచనా వ్యయంతో శనివారం మరమ్మత్తు పనులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ లు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సుస్థిరాభివృద్ధిని సాధించాలంటే మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన అంశంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి గుంతలు రహిత రోడ్లను తీర్చిదిద్దేందుకు మిషన్ మోడ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గుంతలు రహిత రోడ్లతో కూడిన జిల్లాగా కోనసీమ జిల్లాను తీర్చిదిద్దేందుకు రహదారులు భవనాలు శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన ద్వారానే సుస్థిరాభివృద్ధి అనేది ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఆ దిశగా పలు కార్యక్రమాలకు నాంది పలుకుతోందని ఆయన స్పష్టం చేశారు. గుంతలు రహిత మిషన్ కింద జిల్లా వ్యాప్తంగా సుమారు 200 కిలోమీటర్ల మేర పడిన చిన్న చిన్న గుంతలు పూడ్చేందుకు ప్రస్తుతం రూ.17 కోట్లు నిధులు మంజూరయ్యాయని, రానున్న రోజులలో మరో రూ.40 కోట్లు మేర రోడ్ల మరమ్మత్తులకు నిధులు రానున్నాయని, రోడ్ల క్లియరెన్స్ కొరకు మరో రూ.20 కోట్లు నిధులు వస్తాయని ఆయన తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్లు తదుపరి పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులకు రెండవ దశలో చేపడుతూ రానున్న వర్షాకాలం నాటికి ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ఇంకా ఏమైనా రోడ్లు గుంతలు పడి ఉన్న రోడ్ల వివరాలను కూడా సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తెస్తే వాటికి కూడా అనుమతులు మంజూరు చేస్తూ పూర్తిస్థాయిలో పనులు నిర్వహణ చేపడతామన్నారు. రానున్న మార్చి ఏప్రిల్ మాసాల నాటికి ఈ యొక్క పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్య నారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 140 రోజులు మాత్రమే అయ్యిందని రాష్ట్రం అన్ని రంగాలలో పురోగమించాలనే సంకల్పంతో ఇప్పటికే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధి సాధించాలంటే సురక్షితమైన రోడ్లు ఎంతైనా అవసరమని ఆ దిశగా గుంతలు రహిత రోడ్లను మిషన్ మోడ్ లో తీర్చిదిద్దాలని సంకల్పంతో నేడు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అలసత్వానికి రోడ్లు మరమ్మత్తులు విషయంలో చోటు లేకుండా పటిష్టమైన చర్యలను గైకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి రాము, స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలందరికీ సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.

**కుటుంబపోషణలో మహిళలకు చేయూతగా ఉచిత గ్యాస్ పంపిణీ.**

**మొదటి విడతగా మండలవ్యాప్తంగా 170 మందికి ఉచితంగా హెచ్.పి గ్యాస్ సిలిండర్ల పంపిణీ.**



జీలుగుమిల్లి, నవంబర్ 2(మనం న్యూస్):అర్హులైన మహిళా లబ్ధిదారులందరికీ దీపం-2 పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా అందించడం జరుగుతుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దీపం-2 పథంకంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని హెచ్.పి గ్యాస్ డీలర్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చిర్రి చేతులమీదుగా అర్హులైన మహిళా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని అమలుచేసి రాష్ట్ర ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి వాటిని అమలుచేసే విధంగా ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.నాలుగు నెలలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లను అర్హులైన మహిళలందరికీ ఉచితంగా అందిస్తామని తెలిపిన ఎమ్మెల్యే,ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి అధికారంలోకి తీసుకువచ్చిన మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరుతుందని తెలిపారు.ఈ విధంగా మహిళల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మహిళలు మరింత ఆదరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి, బి.జె.పి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సుంకవల్లి సాయి,కొండపల్లి ప్రసాద్,నాలి శ్రీను, కోలా మధు,కొప్పుల శ్రీకాంత్,పద్దం వెంకటకృష్ణ,రూపా సత్యనారాయణ, కొట్టే శాంతకుమార్,నేలటూరి అప్పారావు,తహసీల్దార్ బి.సందీప్ గౌడ్,ఎస్.ఐ నవీన్,పంచాయతీ కార్యదర్శి పి.అశోక్,ఎన్.డి.ఏ కూటమి నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలుగు యువత నేత లంకా లితీష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**లంకా లితీష్ జన్మదిన వేడుకల సందర్భంగా ముందుగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.**

మైలవరం నవంబర్ 02 మనం న్యూస్:ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు.అన్న ఎన్టీఆర్ కి, దివంగత నేత కింజారపు ఎర్రంనాయుడు కి ఘనంగా నివాళు లు.చిరువ్యాపారులకు తోపుడుబండ్లు అందజేత.జై చంద్రబాబు, జై లోకేష్, జై వసంత అంటూ నినాదాలు.మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లంకా లితీష్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన యూనియన్ హాస్పిటల్స్ నేతృత్వంలో మైలవరం పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ శిబిరంలో స్థానికులు, మైలవరం పట్టణ ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. విజయవాడకు చెందిన యూనియన్ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి, దివంగత నేత, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, కింజారపు ఎర్రంనాయుడు12వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన ప్రజలకు స్మరించుకున్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఎర్రంనాయుడు కూడా అత్యుత్తమ సేవలను అందించారని పేర్కొన్నారు. అనంతరం చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్న ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధాన్ని, కింజారపు ఎర్రంనాయుడు చేసిన సేవలను గుర్తు చేశారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం మహనీయుల బాటలో పయనిస్తూ పేదల సంక్షేమంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లంక లితీష్ అనుచరులు జై చంద్రబాబు, జై లోకేష్, జై వసంత కృష్ణప్రసాదు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు ని, అక్కల గాంధీ ని ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగు యువత అధ్యక్షులు లంకా లతీష్ , ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం



వేలేరుపాడు నవంబర్ 2(మనం న్యూస్)జిడిగుంపు గ్రామ శాఖ సమావేశం సోడె మరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి. సిపిఐ మండల కార్యదర్శి బాడి రాము సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు కారం దారయ్య కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ శాఖ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణం పార్టీ సభ్యత్వం తొందరగా చేయాలని శాఖలో ఉన్నటువంటి సమస్య ల్ని మండల కమిటీ కి తెలియజేయాలని అలాగే డిసెంబర్ 26 కి సిపిఐ పార్టీ పుట్టి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జండా కట్టాలని ఫ్లెక్సీలు తోరణాలతో అలంకరించుకోవాలని పార్టీ చరిత్రని అందరికీ తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు అలాగే నవంబర్ 11 వ తేదీన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఐటిడిఎ వద్ద ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పిట్టా వీరయ్య పెర్లవెంకటేశ్వరరావు మడివి కామయ్య మడివి రమేష్ కంగల పండయ్య మడివి లేనిన్ రాజెష్. మంగా రాజు . బంధం జగమ్మ .సోడె ఆదిలక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఫన్టాస్టిక్-2కె 24 కార్యక్రమం



మైలవరం నవంబర్ 02 మనం న్యూస్:స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం వారు ఫన్టాస్టిక్-2కె 24 ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇళ్ళ రవి అధ్యక్షత వహించి వారి మాటలలో ఇదే మొట్టమొదటిసారి అని కొనియాడారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరళ కుమారి పాల్గొని విద్యార్థులందరూ సంతోషంగా పాల్గొని బహుమతులను కైవసం చేసుకోవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ సిఎస్సి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ సిహెచ్ నారాయణ ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు. కంప్యూటర్ డిపార్ట్మెంట్ వారు ఐటి డిపార్ట్మెంట్ వారు జడ్జీలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు అయినా టెక్ చేరార్ట్స్ టిక్ ట్రెజర్ హంట్ పిక్చర్ పర్ఫెక్ట్ మెమరీ టెస్ట్ పోస్టర్ ప్రజెంటేషన్ సిఎస్ ట్రానియా పెయింటింగ్ డిబేట్స్ స్లిప్ పర్సనాలిటీ మొదలైనవి నిర్వహించడం జరిగినది. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు మరియు ఓవరాల్ ఛాంపియన్షిప్ నగదు రూపంలో అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కళాశాల ఆఫీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. పైన కార్యక్రమంలో అన్నింటిలోనూ ఆదిత్య డిగ్రీ కళాశాల విజయవాడ వారిని ఓవరాల్ ఛాంపియన్షిప్ గా ప్రకటించడమైనది.

## కే ఏ టి లో సత్తా చాటిన శ్రీ చైతన్య



నమస్తే ఇబ్రహీంపట్నం ,శ్రీ తేజ న్యూస్బీ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సయ్యద్ ఐనూల్ పాల్గొని,కేఏటిలో ప్రతిభ కనబరిచినవిద్యార్థులకుసర్టిఫికెట్లను అందజేశారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ (కె ఏ టి) 2024 -25,పరీక్షల్లో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ఘనపరిచారని ప్రిన్సిపల్ సయ్యద్ ఐనూల్ అన్నారు, జాతీయస్థాయిలో నిర్వహించిన క్యాట్ లెవెల్1లో మ్యాట్ లెవల్ 19 మంది, ఫ్యాట్ లెవల్ 18 మంది, చాట్ లెవెల్ 19 మంది ఉత్తీర్ణులై లెవెల్ 2 కి 53 మంది విద్యార్థులు అర్హత పొందినట్లు ఆయన తెలిపారు, చిన్న నాటి నుండి విద్యార్థులలో పోటీ తత్వం ఏర్పడేందుకు శ్రీ చైతన్య పాఠశాలలుతగిన శిక్షణ ఇస్తుందని అన్నారు, జోనల్ కోఆర్డినేటర్ సురేష్, ఆర్ ఐ, వినోద్, ప్రతిభ కనబరచినవిద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో మురలీకృష్ణ, వినోద్, సురేష్, పుష్పరాజ్యం ,రాంబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సామినేని విమల భాను జన్మదినోత్సవం సందర్భంగా

### వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సామినేని ఉదయభానుదంపతులు

### వేదాద్రి గో శాల సందర్శన,

### 500 గోవులకు సంవత్సర గ్రాసం విరాళముగా అందజేత.





జగ్గయ్యపేట నవంబర్ 2 మనం న్యూస్జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సతీమణి, సామినేని విమల భాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల భాను జన్మదిన సందర్భంగా ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామిని సామినేని ఉదయభాను విమలా భాను దంపతులుదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం వేదాద్రి లో గల ఎస్ వై ఎల్ ఎన్ ఎస్ సేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలను సందర్శించి అక్కడ శివాలయం నందు పూజలో పాల్గొని, గో మాతకు ప్రత్యక పూజలు నిర్వహించారు. 500 గోవులకు సంవత్సర గ్రాసం విరాళముగా అందజేశారు. వందలాది గోవులతో గోశాల నిర్వహిస్తున్నందుకుగానునిర్వాహకులను ప్రత్యేకముగా శాలువాతో సామినేని ఉదయభాను దంపతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.విమల భాను జన్మదినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలువిమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులైన ఎం కృష్ణ నాయుడు యనముల సింధు ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్ద యాచకులకు అలానే అనాథ ఆశ్రమంలో వృద్ధులకు వైవై కాలనీలో పేదలకు అన్న ప్రసాదాన్ని అందించారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ఇబ్రహీంపట్నం నవంబర్2 మనం ప్రతినిధివృక్ష సంపద నశించిపోతున్న తరుణంలో ఇబ్రహీంపట్నం సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ ఇబ్రహీంపట్నంలోని సెయింట్ జేవియర్ పాఠశాల ప్రాంగణం నుండి పోలీస్ స్టేషన్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలోని ఎంఈఓ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్క ఒక్కరికి అవగాహన కలిగే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరానికి మీదే ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## కార్తీక మాసం సందర్భంగా వచ్చే

## భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు.


### ఫెర్రీ కాంట్రాక్టర్ మైగాపుల సత్యనారాయణ



పోలవరం, నవంబరు 2( మనం న్యూస్): కార్తీకమాసం సందర్భంగా పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి శివ క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామని ఫెర్రీ కాంట్రాక్టర్ మైగాపుల సత్యనారాయణ తెలిపారు.భక్తులు గోదావరి నదీ తీరంలో స్నానాలాచరించేందుకు నదిలో భారికేడింగులు, బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేశామని. భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసం నెలరోజులు వచ్చే భక్తులకు ఇసుకదిన్నెలపై సేద తీర్చుకోవడానికి చలువ పందిరిని , నది దాటించేందుకు లాంచీలకు రేవు వద్ద ప్లాట్ ఫామ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లైఫ్ జాకెట్ లను ఏర్పాటు చేశామని కార్తీక మాసం సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నది దాటించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశామని పట్టిసీమ ఫెర్రీ కాంట్రాక్టర్ లు మైగాపుల సత్యనారాయణ, బొరుసు రాంబాబు తెలియజేశారు

# ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు నెట్టెం రఘురామును కలిసిన జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట నవంబర్ 2 మనంన్యూస్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ను జనసేన జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేనజిల్లా అధ్యక్షులుగా నియమతులైన సామినేని ఉదయభాను శనివారం సాయంత్రం పట్టణంలోని నెట్టెం రఘురాం నివాసం కు వెళ్ళగా రఘురాం సామినేని ఉదయభాను ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కలసి పనిచేస్తాం నెట్టెం రఘురాం ,సామినేని ఉదయభాను రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కూటమి నేతలు అందరం ఏకాభిప్రాయంతో కలిసి పని చేస్తామని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురాం మాజీ ప్రభుత్వ విప్ జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానులు అన్నారు. తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడు టు గత ఎన్నికలలో ప్రజాభీష్టం మేరకు పాలన జరగలేదని ప్రజలు తీర్పు ఇచ్చారని ఎన్నికల అనంతరం ప్రజాభిష్టాన్ని నెరవేర్చడానికి ప్రభుత్వం అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచేందుకు సామినేని ఉదయభాను కూటమి పార్టీలో చేరారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్ష ఆశయాలు నెరవేరాల కూటమిలో ని పార్టీల నేతలు అందరూ కలసి పనిచేస్తామని అన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ గత ప్రభుత్వ ప్రజలకు అనుగుణంగా పని చేయలేదని జగ్గయ్యపేట నియోజకవర్గం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఉన్న తాను చేయలేకపోయ న ని అన్నారు. పార్టీలోసరైన ప్రాధాన్యత గౌరవం ఇవ్వకపోవడం నేత పనితీరు నచ్చక తాను జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధి జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము తెలుగుదేశం బిజెపి నేతలతో కలసి పనిచేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల లక్ష్యం రాష్ట్ర అభివృద్ధి అని అధినేతల ఆశయాల ప్రజా అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కలసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌలు రైతులకు మేలు జరిగే లా నూతన కౌలు చట్టం. ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్




అమలాపురం, నవంబర్ 2 మనం ప్రతినిధి భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భరోసా కల్పిస్తూ కౌలు రైతులకు మేలు జరిగేలా నూతన కౌలు చట్టాన్ని తీసుకురావడం జరుగుతుందని వ్యవసాయం, శెరికల్చర్ ,కోపరేషన్ మరియు మార్కెటింగ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో కాకినాడ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన భూ యజమానులు , కౌలుదారులతో నూతనంగా తీసుకురానున్న ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం-2024 పై సూచనలు సలహాలు తీసుకోవడానికి ప్రాంతీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 80 శాతం భూములలో కౌలు రైతుల వ్యవసాయం చేస్తున్నారని కానీ వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు క్షేత్రస్థాయిలో ఒడిదుడుకులు ఎదురవుతున్నాయని.. వర్షాలు పడక, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంట నష్టం జరిగితే ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన ఇన్సూరెన్సు, ఇన్పుట్ సబ్సిడీలు అందడం లేదన్నారు. భూ యజమానులకు సిసిఆర్సి కార్డులు మీద అపోహలు ఉండడం వలన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేసే విషయంలో సహకరించని కారణంగా బ్యాంకుల్లో కౌలు రైతులకు పంట రుణాలు లభించడం లేదని.. ఒకవేళ సిసిఆర్సి కార్డులు లభించిన భూ యజమానులు ముందుగానే సంబంధిత భూముల మీద రుణాలు పొంది ఉన్న కారణంగా కౌలుదారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపడం కోసం అటు భూ యజమానులకు భరోసా కల్పిస్తూ ఇటు కౌలుదారులకు పంట రుణాలు అందేలా నూతన సాగుదారుల హక్కుల చట్టం -2024 ను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఇప్పటికే నూతన చట్టం ముసాయిదా రూపొందించబడిందని.. సంబంధిత ముసాయిదాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూ యజమానులు కౌలుదారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు సలహాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆ మేరకు ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో రైతులుతో సమావేశమై చర్చించామని.. దానిలో భాగంగా కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు సంబంధించి శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ముందుగా ఆయన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అమలవుతున్న కౌలు చట్టాలను రైతులకు వివరించారు. 1956 కౌలు చట్టం (1974 లో సవరించారు) ప్రకారం ఎవరైతే భూమిని దున్నుతున్నారో వారికి చెందుతుందని ఉన్న కారణంగా భూ యజమానులు కౌలుదారులకు సిసిఆర్సి కార్డులు సిఫారసు చేయాలంటే భయం ఉండవచ్చని అన్నారు. అప్పట్లో ఈ చట్టం కౌలుదారుల హక్కులను కాపాడడానికి తీసుకొచ్చారన్నారు. తరువాత కౌలుదారుల ప్రయోజనం కోసం 2011లో ఓ చట్టాన్ని తీసుకొచ్చారని తర్వాత 2019లో క్రాప్ కల్టివేటర్స్ రైట్స్ యాక్ట్ ను తీసుకొచ్చి పాత చట్టాలను రద్దు చేశారన్నారు. 2019 చట్టం ప్రకారం కౌలుదారులకు భూములపై న్యాయపరంగా ఎటువంటి హక్కులు ఉండవని తెలిపారు కౌలుదారులకు పంట పండించడానికి మాత్రమే హక్కు ఇచ్చారు కాబట్టి భూ యాజమాన్యంపై కౌలు దారులకు ఎటువంటి హక్కులు ఉండవని సుప్రీంకోర్టు కూడా రూలింగ్ ఇచ్చిందని గుర్తు చేశారు2019 సిసిఆర్సి చట్టం ప్రకారం కౌలుదారులకు భూ యజమానుల అనుమతితో 11 నెలల కాలానికి సిసిఆర్సి కార్డులను రెవెన్యూ శాఖ చేస్తుందన్నారు. కానీ ఈ చట్టంలోని కొన్ని లోపాల వలన ఎక్కువమంది కౌలు రైతులు పంట రుణాలు పొందడం లేదని డేటాను విశ్లేషిస్తే తెలుస్తుందన్నారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం -2024 ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తుందన్నారు.. ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం -2024 ముసాయిదా లోని ముఖ్య అంశాలను ఆయన భూయజమానులు, కౌలు దారులకు వివరించారు.సిసిఆర్సి కార్డులు ఇకనుంచి వ్యవసాయ శాఖ జారీ చేస్తుంది గ్రామస్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులను గుర్తించి వారి వివరాలు గ్రామసభలలో పొందుపరిచి సోషల్ ఆడిట్ కొరకు రైతు సేవా కేంద్రాలలో వారం రోజులపాటు ప్రదర్శించి ఎటువంటి అభ్యంతరాలు లేని పక్షములు సిసిఆర్సి కార్డులు జారీ చేస్తారు.సిసిఆర్సి కార్డు జారీ చేసేటప్పుడు భూ యజమాని సిఫారసు అవసరం లేదు. ఒక సాగుదారునికి జారీ చేయబడిన అర్హత కార్డు దానిలో పండించిన పంటపై హక్కును మాత్రమే కల్పిస్తుంది. అంతేకానీ భూమిపై ఎలాంటి హక్కులు కల్పించదు. గుర్తింపు కార్డులు పొందిన సాగుదారులు పంట రుణాలను ఏదైనా ప్రభుత్వ ఆర్థిక సంస్థ నుండి పొందేందుకు అర్హులు మరియు పంటల బీమా ఆర్థిక సహాయం లేదా నగదు బదిలీ పథకాలు ఇన్పుట్ సబ్సిడీతో సహా కార్డులో పేర్కొన్న భూమిలో పంట సాగుకు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరియు పంట నష్టం పంట ఉత్పత్తి సేకరణ మరియు ఇతర క్లైములు పొందడానికి అర్హులు..ప్రభుత్వ ఆర్థిక సంస్థలు ఎటువంటి రెవెన్యూ రికార్డును సమర్పించమని పట్టు పట్టకుండా కేవలం అర్హత కార్డు సమర్పణపై మాత్రమే పంట రుణాన్ని మంజూరు చేయాలి. సాధారణంగా జారీ చేయబడిన సాగు హక్కు పత్రం ఒక వ్యవసాయ సంవత్సరానికి చెల్లుబాటు అవుతుంది.. అయితే దీర్ఘకాలిక పంటలు వేసుకున్నప్పుడు ఇది ఎక్కువ కాలం పాటు జారీ చేయడం లేదా పునరుద్దించడం జరుగుతుంది..భూమి యొక్క యజమాని లేదా పట్టాదారు సాగు కోసం భూమి ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి పంట రుణం కాకుండా ఇతర రుణాలు పొందేందుకు ఆ భూమిని భద్రతగా చూపి రుణం తీసుకోవడానికి అర్హులు..సిసిఆర్సి కార్డుల విషయంలో సమస్యలు తలెత్తితే మండల స్థాయిలో వ్యవసాయ సంచాలకులు జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి 15 రోజుల లోపు అప్పీలను పరిష్కరించాలి.. మరియు వారి నిర్ణయం అంతిమంగా ఉంటుంది..వ్యవసాయ శాఖ కమిషనర్ ఈ చట్టం యొక్క నోడల్ ఏజెన్సీ గా ఉంటారు..సిసిఆర్సి కార్డులు పొందినప్పటికీ బ్యాంకు నుంచి రుణాలు పొందడంలో కౌలు రైతులకు సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో సిసిఆర్సి కార్డులు ఏప్రిల్ నుంచి మొదలుపెట్టి జూన్ కల్లా మంజూరు చేసేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటారు. జూన్ 1 నుంచి మాత్రమే బ్యాంకర్లు పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీ రావు మాట్లాడుతూ.. నూతన కౌలు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి.. కౌలు రైతుల ఇబ్బందులు ,బ్యాంకుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.. ,సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపయోగించుకుని కార్డులు జారీ రుణాల మంజూరు తదితర అంశాలను చర్చించడం.. ఇప్పటివరకు ఎవరు సిసిఆర్సి కార్డులు జారీ చేస్తున్నారు .. ఎవరు చేస్తే బాగుంటుంది అని క్షేత్రస్థాయిలో సూచనలు సలహాలు తీసుకోవడానికి రావడం జరిగిందని తెలిపారు. భూయజమానులు కౌలు దారులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులకు భరోసా కల్పిస్తూ.. కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తదితరాలు అందేలా నూతన సాగుదారుల హక్కు చట్టాన్ని రూపొందించడానికి సూచనలు సలహాలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు రావడం జరిగిందని తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలని రైతులను కోరారు. పలు కౌలు రైతు సంఘాల నాయకులు, భూ యజమానులు, కౌలు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్ని సూచనలు సలహాలను పరిశీలించి నూతన సాగుదారుల హక్కుల చట్టంలో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, ఎం మ్మెల్సీ లు ఐ వి, కే సూర్యనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల వ్యవసాయ అధికారులు బోసు బాబు, ఎన్ విజయకుమార్ , అధికారులు,కౌలు రైతు సంఘాల నాయకులు, భూ యజమానుల ,కౌలుదారులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 13 నుంచి జాతీయస్థాయి

# సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు

### చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడి

పాలకొల్లు, నవంబర్ రెండు, మనం ప్రతినిధి:: స్థానిక కాస్మోక్ కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ క్రీడల పోటీలు నవంబర్ 13 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలు 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్, 70 ప్లస్, 75 ప్లస్ వయసువారికి పాలకొల్లు, నరసాపురం కోర్టులలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ పోటీలు ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు చెరుకూరి బుద్ధవతారం రాజు స్మారకర్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ క్రీడలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రైజ్ మనీ మూడు లక్షలు రూపాయలు అని తెలిపారు. 5వ తేదీన ప్రవేశ దరఖాస్తులు తీసుకుంటారని, 11 క్వాలిఫై మ్యాచ్ లు ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవ క్రీడల పోటీలు సభకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ దాసిరాజు లను ఆహ్వానించామని తెలిపారు. 17వ తేదీ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ ముగింపు సభ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని గాంధీభవన్రాజు వివరించారు. ఈ కార్యక్రమాలును విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివి సోమరాజు, ఆర్ సత్యనారాయణ రాజు, గొట్టుముక్కల శ్రీనివాసరాజు భూన్ రాజు పాల్గొన్నారు

